RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్ సంపుటి : 3, సంచిక : 296 | శుక్రవారం అక్టోబర్ 31, 2025 | పేజీలు : 4 వెల : రూ.3-00



ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వం..!

4లో..



- ఎన్విరాన్ మెంట్ కాదు!
- ప్రకృతి ప్రకోపాలకు మనం కారణం కదా!?
- నేచర్ హెచ్చరికలు షాంపుల్స్ మాత్రమే!
- మనం మారుతేనే ప్రకృతి సమతుల్యం.. జీవ మనుగడ

# మనం మారాలి!



**వేద న్యూస్, డెస్క్:**

ఏదో ఒక ప్రకృతి విపత్తు వచ్చినపుడే అందరిలో ఈ ఆలోచనల ఊరుకులు ప రు గులు - ఆ తర్వాత షరా మాములే. మనమే సుద్ద పూసలం ప్రకృతి ఏదో మనకు హానిచేస్తున్నదనే శత్రు ఉక్రోశంలో జీవి స్తున్నాం. "మాయదారి వాన," "నడువంత్రపు వాన పాడుగాను", "పగబట్టి మా జీవనాన్ని అతలాకుతలం చేస్తుంది" ,తిట్టుకుంటూ సుద్దపూసల్లా ప్రచారం చేసుంటు ప్రకృతిని తిట్టుకుంటున్నాం కాని, కారణం మనమే కదా? మనకు మనమే ఒక్కసారి ప్రశ్నిం చుకోవాలి. ఇందులో మన పాత్ర, బాధ్యత ఎంత అన్నది ఆలోచించాల్సిన తరుణం ఇది. ఎందరు పకృతికి అనుకూలంగా మారి పర్యావరణ సహేతుక జీవనం జీవిస్తున్నరు? లేచిన దగ్గరనుండి పడుకునేవరకు దాదాపుగా కార్బన్ ఉత్పత్తుల వినియోగమే. ప్లాస్టిక్ వినియోగమే. ప్రమాదకరకమైన రసాయనిక ఉత్పత్తుల వాడుకతో భూ, వాయు, జల, ఆహర కాలుష్యాలాకూ కారణమౌతున్నాం. సంద ర్భాలను (పండుగలు, పెళ్లిళ్లు, గెలుపు ఆనంద కేరింతలు) అడ్డుపెట్టుకొని ఆ సంద ర్భాల సహజత్వాన్నే మార్చుతున్నాం. ప్రకృతి సహేతుక బతుకంటేనే ఆఖరి ప్రియారిటీగా ఎంచుకుంటున్నాం, పండుగల్లో, పెళ్లిళ్ళల్లో, ఆచారాలని, వ్యవహారాలని పురాతన ప్రకతి విధానాల స్థానంలో కొత్త సంప్రదాయాలను అద్దుకుంటున్నారు. ఇదేంటి అంటే శత్రువుగా చూస్తూ ప్రకృతికి శత్రువైపోతున్నరు. పాశ్చా త్య పోకడను అలవరుచుకుని ఈ దేశంస్థ తిలా మాట్లాడుతున్నరు. రాబోవుతారాలకు ఈ మార్పులే నిజమని అసలు నిజమైన ఆరోగ్య జీవితాన్ని దూరం చేస్తున్నరు.

**- ఎవరు ఆలోచిస్తున్నరు?**

మార్పు వారిలో లేదా అందరిలో ఎందుకు రాకూడదు? మనకళ్ళముందే ఒక దాశాబ్దం నుండి ప్రకృతి హెచ్చరి ంపులు అనేక రూపాల్లో, చర్యల్లో తమ హేచ్చరి కలను చేస్తూనే ఉన్నాది కదా.! అయినా వీళ్ళు ఎందుకు మారరు? వీరివల్ల ప్రకృతి విక్ళ తిగా మారుతున్నది. బుద్ది చెపుతూనే ఉన్నది. అయినా వీళ్ళు చేస్తుంటే చూస్తున్నరు తప్ప మార్పుదిశగా ఆలోచనే ఆచూకే లేదు. వీరి వెర్రిచేస్టల వళ్ళ పర్యావరణం, జలావ రణం, వాయు ఆవరణం, భౌమ్యావరణం మొత్తంగా జీవవరణమే మారిపో తున్నది. కాని వీళ్ళు మారడంలేదు. ఎన్నో వృక్ష, జంతు జీవ జాతులు, నిర్జీవ ఘటకాలు విలుప్తమై పోతున్నాయి. ఇది వీళ్లకు తెలువదా? అయినమారడంలేదు. స్థానికంగా మాట్లాడుతున్నారేగాని ప్రపంచవ్యాప్తంగా (గ్లోబల్గా) ఆలోచించడంలేదు. వాతావరణంలో కలుషితం వల్ల అనేకమార్పులు, ఉష్ణోగ్రతలో మార్పులవల్ల

మిగతా 4వ పేజీలో..



# అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం



- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**వేద న్యూస్,వరంగల్ ప్రతినిధి:**

వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉందని అధైర్య పడవద్దని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.మొంథా తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి జల మయమైన ఎన్ఎన్ నగర్, బిఆర్ నగర్ ప్రాంతాల్లో ఎంపీ డా.కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద తో కలిసి క్షేత్ర వరద ప్రాంతాలను సందర్శించి, బాధితులకు ధైర్యం కలిగించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తుఫాను వల్ల ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా భారీ వర్షాలు కురిసాయని, వృద్ధులు ఆపరేషన్ మొదటి అంతస్తులో సుమారు 400 మంది వరకు ఉన్నారని, ఎస్ డి ఆర్ ఎఫ్, డిఆర్ఎఫ్ ల ద్వారా సహాయక చర్యలు చేపడుతున్నామని అన్నారు. గత 5 సం.ల నుండి ముంపు పరిస్థితి తలెత్తుతున్నదని, నగర పరిధి లో లోతట్టు ప్రాంతాలు ఉండడం, కొన్ని ప్రాంతాలు కబ్జాకు గురి అవ్వడం, సరైన

మిగతా 3వ పేజీలో..



## ప్రతి రైతుకీ ప్రభుత్వం అండగా ఉంటుంది

- రైతుల పంట నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**వేద న్యూస్, అవనిగడ్డ :**

మొంథా తుపాను ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న పంటల పరిస్థితిని స్వయంగా తెలుసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అవనిగడ్డ నియోజకవర్గంలోని కోడూరు మండలం పరిధిలో పర్యటించారు. నీట మునిగిన పొలాల్లోకి స్వయంగా దిగిపోతూ రైతుల నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. తుపాను వల్ల ఎంత మేరకు పంటలు దెబ్బతిన్నాయో రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌తో పాటు జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ, మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి తుపాను కారణంగా జరిగిన నష్ట తీవ్రతపై పవన్ కల్యాణ్‌కు వివరాలు అందజేశారు. తర్వాత పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ రైతుల పట్ల ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. "తుపాను ప్రభావంతో భారీ నష్టం జరిగిందని గుర్తించామన్నారు. రైతుల పంటల నష్టం అంచనా వేయడానికి అధికారులు కృషి చేస్తున్నారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం ప్రతి రైతుకీ అండగా నిలుస్తుంది," అని ఆయన అన్నారు. అలాగే తుపాను బాధితులకు సహాయం అందించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంటల నష్టం నివారణ, పరిహారం చెల్లింపులు, అవసరమైన ఆర్థిక సాయం కోసం ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని ఆయన చెప్పారు. మొంథా తుపాను ప్రభావం వల్ల కోస్టల్ ఆంధ్రలో పలు జిల్లాల్లో పంటలు నీట మునిగిపోగా, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి చేసిన ఈ పర్యటన రైతులకు కొంత ఊరటనిచ్చింది.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రానీయొద్దు

- ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం కీలక నిర్ణయాలు
- వరంగల్ , హుస్నాబాద్ లలో సీఎం ఏరియల్ సర్వే


**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**



మొంథా తుపాను వల్ల తీవ్ర ప్రభావానికి గురైన వరంగల్, హనుమ కొండ తదితర ప్రాంతాల్లో వరద బాధితుల కోసం సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రభావత ప్రాంతాలకు వెంటనే అవసరమైనన్ని పడవలను పంపిం చాలని, వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉన్న ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందిని తక్షణమే తరలిం చాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని , రాష్ట్ర డీజీపీని ఆదేశించారు. వరంగల్, హనుమకొండ నగరాల్లో వరద సహాయక చర్యలపై ముఖ్యమంత్రి మంత్రులు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితిని సమీక్షించారు. అత్యవసరమైన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం, హైడ్రా సిబ్బందిని, హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామగ్రిని వినియోగించాలని

మిగతా 3వ పేజీలో..

## యువతకు కొత్త దిశలో నైపుణ్య విప్లవం



**వేద న్యూస్, అమరావతి :**

రాష్ట్రంలోని ఉద్యోగార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం రూపొందించిన 'నైపుణ్యం' పోర్టల్‌ను నవంబర్‌లో జరిగే భాగస్వామ్య సదస్సులో ప్రారంభించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ పోర్టల్ ద్వారా యువతకు వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన ప్రతి అభ్యర్థికి అధికారిక ధృవపత్రాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ధృవపత్రాలు వారి భవిష్యత్ కెరీర్‌లో ఉపయోగపడతాయని, దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా వ్యవస్థను రూపొందించాలని సూచించారు. మంత్రి నారా లోకేష్ సమీక్షలో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 15 క్లస్టర్ల ఆధారంగా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసే ప్రణాళికపై పనిచేస్తున్నామని తెలిపారు. క్లస్టర్ ఆధారిత విధానం ద్వారా పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులు సులభంగా అందుతాయని చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 1,44,000 మందికి పైగా యువతకు ఉద్యోగాలు లభించాయని అధికారులు వివరించారు. ఇకపై ప్రతి నియోజకవర్గంలో ప్రతి నెలా జాబ్ మేళాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ చర్యతో యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మొంథా తుఫాన్‌ను జాతీయ విపత్తుగా ప్రకటించాలి



**వేద న్యూస్, హైదరాబాద్ :**

ఆంధ్రప్రదేశ్‌లో మొంథా తుఫాన్ కారణంగా జరిగిన విపత్తుపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ ధాటికి రైతులు తీవ్రంగా నష్టపోయారని, రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఎకరాలకు పైగా పంటలు నీట మునిగిపోయాయని ఆమె పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మొంథా తుఫాన్‌ను జాతీయ విపత్తుగా ప్రకటించాలని, కేంద్రం తక్షణం ఆర్థిక సహాయం అందించాల్సిందిగా డిమాండ్ చేశారు. షర్మిల తన ట్వీట్‌లో ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "బీజేపీ పాలిత రాష్ట్రాల్లో చిన్న ప్రకృతి విలయాలకే జాతీయ విపత్తులుగా ప్రకటించే మోదీ గారు, ఆంధ్రప్రదేశ్ విషయంలో మాత్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు. రాష్ట్రంలో ప్రజలు, రైతులు తీవ్ర కష్టాల్లో ఉన్నా.. కేంద్రం మాత్రం చలించటం లేదు," అని విమర్శించారు. తుఫాన్ ప్రభావంతో రైతాంగం నాశనం అయిపోయిందని షర్మిల తెలిపారు. "రాష్ట్రంలో ఖరీఫ్ పంటల్లో 30 శాతం పూర్తిగా నష్టపోయాయి. 10 లక్షల మంది రైతు

మిగతా 4వ పేజీలో..

# నీట మునిగిన వరి పంట



**వేద న్యూస్, రుద్రూర్ :**

రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామ శివారులోని చెరువు కట్ట కింద 2 ఎకరాల 6 గుంటల పొలం ఉందని, తూములు విడుదల చేయడంతో, పంట పొలాల్లోకి నీరు వచ్చి పంట మొత్తం నీటిలో మునిగిపోయిందని, ప్రతిసారి ఇలాగే జరుగుతుందని రైతు పెంట పోశెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు పూర్తి స్థాయిలో నిండినప్పుడు మాత్రమే తూములు విడుదల చేయాల్సి ఉండగా, చెరువు నిండకన్నా ముందే తూములు విడుదల చేయడంతో చేతికొచ్చిన వరి పంట మొత్తం నీటి పాలైందని రైతు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నష్టపోయిన పంటకు నష్టపరిహారం చెల్లించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## పశువులకు ఉచిత గాలికుంటు

# వ్యాధి నివారణ టీకాలు



**వేద న్యూస్, రుద్రూర్ :**

జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా రుద్రూర్ మండలంలోని బోప్పాపూర్ గ్రామంలో ఆవులు, గేదలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఇందులో 48 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని పశువైద్యాధికారి డాక్టర్ సంతోష్ తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, పాడి రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోశాలకు గడ్డి మోపులు అందజేత



**వేద న్యూస్, రుద్రూర్ :**

బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకులు, ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ రుద్రూర్ గోశాలకు బుధవారం రాత్రి 101 మోపుల గడ్డి వితరణ చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ చేస్తున్న సేవలు అభినందనీయమని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, బీజేపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం ఉజ్వల యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



- నిరుపేద ప్రజలకు ఈ పథకం వరంలాంటిది
- బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ సిద్దిరాములు

**వేద న్యూస్, టేక్మాల్ :**

నిరుపేదలకు అండగా భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉండి, గ్యాస్ కనెక్షన్ లేని నిరుపేద మహిళలకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ కనెక్షన్ పథకాన్ని ప్రవేశపెట్టింది. కావున టేక్మాల్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన అర్హులైన, నిరుపేద మహిళలు ఈ ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం దరకాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కనెక్షన్ కోసం కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, మూడు ఫొటోలు, బ్యాంక్ ఖాతా వివరాలు, కుల ధ్రువీకరణ పత్రాల జిరాక్సులను అందుబాటులోని గ్యాస్ ఏజెన్సీ డీలర్లకు అందించాలని సూచించారు. వీరిలో రెడ్యా నాయక్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కోయిలకొండ దుర్గాప్రసాద్ ఉన్నారు.

# అన్నదాతకు అరి(వరి)గోస



**వేదన్యూస్, గంగాధర:**

మొంథో తుపాను కారణంగా కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోయగా మొంథో తుపాను వల్ల ధాన్యం తడిచిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గంగాధర మండలంలోని గట్టుబుత్కూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొలుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ గురువారం సందర్శించారు. మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని , పరిశీలించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ, "తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి, రైతులకు మద్దతు ధరను ఇవ్వాలి. అలా కాకపోతే, రైతుల సంక్షేమం దృష్ట్యా బీఆర్ఎస్ పార్టీ తరఫున ధర్నా, రాస్తారోకో లాంటి ఆందోళనలకు మేము సిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, మండల అధ్యక్షులు, సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా మారిన స్థంభంపల్లి హై లెవల్ బ్రిడ్జి



**వేద న్యూస్, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం స్థంభంపల్లి హై లెవల్ బ్రిడ్జి దాదాపుగా 20 నెలలు దాటిన సమస్యకు పరిష్కారం చూపెట్టాలని పోరాడుతున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే,యొక్క వైఖరి దున్నపోతు మీద వర్షం పడ్డట్టే ఉంది తప్ప ఏలాంటి స్పందన లేదని స్థానికులు మండి పడుతున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న మొంథా తుఫాన్ వర్షాల కారణంగా స్తంభంపల్లి గంజి వాగు హై లెవెల్ వంతెన వద్ద తాత్కాలికంగా ఏర్పాటుచేసిన కల్వర్టు కుంగిపోయి ప్రమాదంగా మారడం వలన బోయినిపల్లి నుండి స్తంభంపల్లి మీదుగా వేములవాడకు వెళ్లే ప్రధాన రహదారి పై ప్రయాణం చేసే రెండు నియోజకవర్గాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేస్తున్నాం. ముఖ్యంగా హెవీ వెహికిల్స్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఈ మార్గం గుండా రాకపోవడం మంచిది ఎలాంటి ప్రమాదం జరగకూడదని ప్రయాణికులను హెచ్చరించడం జరుగుతుంది. ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, దృష్టికి తీసుకువెళ్లిన ఏలాంటి స్పందన లేకపోవడం నియోజకవర్గ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేయడం జరుగుతుందని స్థంభంపల్లి తాజా మాజీ సర్పంచ్ అక్కెనపెల్లి జ్యోతి కరుణాకర్, అన్నారు.

# పరామర్శ



**వేద న్యూస్, చొప్పదండి/రామడుగు :**

రామడుగు మండల సీనియర్ రిపోర్టర్ మల్లేశం ఇటీవలే అనారోగ్య కారణంగా గుండెకు స్టంట్ వేశారు. విషయం తెలుసుకున్న గోపాల్ రావుపేట్ తాజా మాజి సర్పంచ్, కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకటరాం రెడ్డి గురువారం వారి స్వగృహం గోపాల్రావుపేట్ లో పరామర్శించి ఆయనకు ధైర్యం చెప్పారు.

# నష్ట పోయిన పత్తి రైతులు




**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని గ్రామాలలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి వందల ఎకరాలలో పత్తి పంట నెలకు ఒరగడం పూత రాలిపోవడం కాయ రంగు మారడం వంటివి జరగడంతో దిగుబడి తగ్గుతుందని పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరం ఎకరాకు 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది కాని ఇప్పుడు మాత్రం మూడు నుండి నాలుగు క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని పత్తి రైతులు అంటున్నారు. కాబట్టి మండలంలోని గ్రామాల్లో వందల ఎకరాల పత్తి పంట పైనే అత్యధిక ప్రభావం పడింది. అందుకని తక్షణమే పంట నష్టాన్ని సర్వే చేసి,ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారాన్ని అందించాలని ఈ వర్షా బావపరిస్థితుల దృష్ట్యా, రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాకపోవడంతో ఆర్థికంగా నష్టపోతామని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

# మల్కపేట కొనుగోలు కేంద్రం తనిఖీ



**వేద న్యూస్, కోనరావుపేట:**

కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లులో అన్ లోడ్ చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కోనరావుపేట మండలం మల్కపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వడ్ల కుప్పలు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు అందుబాటులో ఉండాలని, అన్ని వసతులు కల్పించాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్ తో స్వయంగా ఫోన్లో మాట్లాడి కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని ఆపకుండా వెంటనే అన్ లోడ్ చేయాలని సూచించారు. కొండాపూర్ గ్రామ శివారులో గల లో లెవెల్ కల్వర్టుకు మరమ్మత్తు చేసి రాకపోకలు పునరుద్ధరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వర్షానికి పెంటివాగు ప్రవహించి కొండాపూర్ లో లెవెల్ కల్వర్టు దెబ్బతినగా, గురువారం ఇంచార్జి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కల్వర్టుకు పక్కాగా మరమ్మత్తులు పూర్తి చేసి ఇబ్బందులు తొలగించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు.

**వెంకట్రావుపేట చెరువు పరిశీలన**

వెంకట్రావుపేటలోని ఘట్ ఘట్ చెరువు లీకేజీ కాగా, రోడ్డు నుంచి ఇంచార్జి కలెక్టర్ అధికారులతో కలిసి కాలినడకన వెళ్లి పరిశీలించారు. చెరువు సామర్థ్యం, పరివాహక ప్రాంతం ఇతర వివరాలు నీటి పారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రవహిస్తున్న వరద కాలువను దాటి చెరువు కట్ట మీదికి వెళ్లి పరిశీలించారు. కట్టకు ప్రమాదం లేకుండా స్లూయిజ్ గేట్లు, మత్తడి ద్వారా వరద ప్రవాహాన్ని కింద ఉన్న కేశవరావు చెరువుకు పంపిస్తున్నట్లు అధికారులు ఇంచార్జి కలెక్టర్ కు వివరించారు. నీటి సామర్థ్యం తగ్గిన తర్వాత పూర్తి స్థాయిలో లీకేజీ కి మరమ్మత్తులు చేపట్టాలని నీటి పారుదల శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ జిల్లా నీటిపారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్,ఆర్%బి ఈఈ నరసింహ చారి, జిల్లా పౌరసరఫరాల అధికారి చంద్ర ప్రకాష్, ఆర్ బి డీఈ శాంతయ్య, నీటి పారుదల శాఖ డీఈ క్రాంతి కుమార్, ఎంపీడీఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

**వేద న్యూస్,పార్వతీపురం మన్యం జిల్లా :**

జియ్యమ్మవలస మండలం, డంగభద్ర గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురవడంతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి వర్షాన్ని కూడా లెక్కచేయకుండా గ్రామనికి చేరుకొని మొంథా తుఫాన్ వలన నేలకు ఒరిగిన వరి పంట పొలాలను, పత్తి, మొక్కజొన్న పంటలను పరిశీలించండం జరిగింది. తదనంతరం పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతు మొంథా తుఫాన్ కారణంగా ప్రాణ నష్టం జరగకుండా రాష్ట్ర కూటమి ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందన్నారు. అయితే పంట నష్టం జరిగిన రైతులు ఇబ్బంది పడకుండా తక్షణ నష్టపరిహారం అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అందుకోసం వ్యవసాయ అధికారులు వెంటనే నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి నివేదికను ప్రభుత్వానికి పంపాలి అని ఆదేశించారు. అనంతరం గడసింగుపురం గ్రామానికి సమీపంలో గల ఉమ్మగెడ్డ ఉప్పొంగడంతో రాకపోకలు అంతరాయం ఏర్పడిన విషయం తెలుకుని ఎమ్మెల్యే ఉమ్మగెడ్డ ను పరిశీలించారు. ప్రజలకు అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. అంతకుముందు డంగభద్ర గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలోని తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కడ్రక కళావతి, మండల కన్వీనర్ జోగి భుజంగరావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, ఎంపీడీవో, ఎంఆర్ఓ, వ్యవసాయ అధికారి, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



వేద న్యూస్



# అధైర్య పడొద్దు..అండగా ఉంటాం

వెడల్పుతో నాలాలు ఉండకపోవడం ఇందుకు కారణమని ఇకముందు ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. వర్షాల వల్ల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడవద్దని ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, వారి ఆదేశం మేరకు ముందుకు వెళతామని మంత్రి తెలిపారు.

వరద ప్రభావం దృష్ట్యా గత రాత్రి నుండి జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి మన వద్ద అందుబాటు లో ఉన్న డి ఆర్ ఎఫ్ బృందాలకు తోడు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను కూడా పిలిపించడం జరిగిందని ఆయా డివిజన్ లకు చెందిన కార్పొరేటర్లు కూడా రాత్రి నుండి వారి డివిజన్ లలో అందుబాటులో ఉంటూ సేవ లు అందిస్తున్నారని కాలనీ లలోని వరద ప్రాంతాల్లో చిక్కున్న వారిని పడవల సహాయం తో సురక్షిత ప్రాంతాలకు తరలించి ఆవాసం అందిస్తున్నామని అన్నారు. వరద వల్ల జరిగిన నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని వరద వల్ల నిరాశ్రయులైన వారికి తాత్కాలికంగా వరంగల్.ప్రాంతం లో 9 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు సుమారు 700 మందిని తరలించినట్లు, వరద నీటి నుండి బయటకు వచ్చే పరిస్థితి లేని వారికి డ్రోన్ ల ద్వారా ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సారి వరద ప్రభావానికి గురయ్యే ప్రాంతాల వాసులకు ఇందిరమ్మ ఇళ్లను అందించి ఆ ప్రాంతాలను ఖాళీ చేయించేలా చూస్తామని, ప్రస్తుత పరిస్థితి నేపథ్యం లో రెండు రోజులు సెలవులు ప్రకటించామని, ప్రజలు కూడా అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ముఖ్యమంత్రి తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ఉందని వరంగల్‌లో వరద పరిస్థితులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని పునరావస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న బాధితులకు పౌష్టికాహారం మంచినీటితో పాటు దుప్పట్లను కూడా అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధికి లో సగటున 25 సెం.మీ వర్షపాతం నమోదు కావడం జరిగిందని పర్వతగిరి కల్లెడ ప్రాంతా లలో 37 సెం.మీ వర్షపాతం నమోదైం దని నెక్కొండలో 33 సెం.మీ వర్షం కురిసిందని పర్వతగిరి, నెక్కొండ,వర్ధన్నపేట, రాయపర్తి మండలాల్లో అత్యధికంగా వర్షం కురిసిందని, పర్వత గిరి లో కొన్ని చెరువుకు లకు గండ్లు పడ్డాయని విద్యుత్ సరఫరా లో అంతరాయాలు ఏర్పడ్డాయని, ఎన్ పి డి సి ఎల్ నుండి సిఎండి పర్యవేక్షించి తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. రాయపర్తి మండలం లో కట్ట తెగడం వల్ల సుమారు 50 ఇండ్లు ప్రభావితం అయ్యాయని, పంట పొలాల్లోకి నీరు చేరడం జరిగిందని వరద నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. వర్షం నిలిచిపోయినప్పటికి నగరం లో కొన్ని కాలనీ లు ఇంకా నీటి లోనే ఉన్నాయని ముంపు ను అరికట్టగలిగితే రాబోయే 12 నుండి 16 గంటలలో నీరు పూర్తి గా వెళ్ళిపోయే అవకాశం ఉంటుందని ఎస్ ఆర్ నగర్ లో వృద్ధుడు ఒంటరి గా నివసిస్తున్న వృద్ధుడు వృద్ధాప్య కారణం తో మృతి చెందినట్లు తెలిసిందని, సమగ్ర సమాచారం అందాల్సి ఉందని తెలిపారు. వరంగల్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఏలాంటి ప్రాణ నష్టం జరుగలేదని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్య రాణి కార్పొరేటర్ పల్లం పద్మ రవి, డిఎిఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, సంబంధిత శాఖల అధికారులు తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ".




**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

జిల్లా కేంద్రంతో పాటుగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించే రన్ ఫర్ యూనీటి కార్యక్రమనికి సంబంధించిన పోస్టర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ. భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నేడు ఉదయం 7గంటలకు జిల్లాలో కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు మరియు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమంలో భాగంగా రన్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ రన్‌లో ప్రజలు, విద్యార్థులు, యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఐక్యత,జాతీయ సమైక్యత స్ఫూర్తిని చాటాలని ఆయన కోరారు.

# రైతు కళ్ళల్లో కన్నీళ్ళు

**వేద న్యూస్,బోయినిపల్లి:**




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల వ్యాప్తంగా నిన్నటి నుండి ఈ రోజు ఉదయం వరకు భారీ వర్షం కురవడంతో వరి ధాన్యం కుప్పలు తడిసి ముద్ద కావడం జరిగింది.వరి కోతలు కోసిన రైతులు తమ ధాన్యాన్ని ఐకేపీ సెంటర్ లో పోసి అరబెట్టడానికి నానాఅవస్థలు పడుతున్నారు. సాధారణంగా రైతులు ఒకసారి ధాన్యాన్ని ఆరబోస్తే పూర్తిగా ఆరినాక కుప్పగా చేసుకొని పరదాలు కప్పుకుంటారు. తుఫాన్ ప్రభావంతో పరిస్థితులు అంతగా అనుకూలంగా లేకపోవడంతో భారీ వర్షం కురవడంతో ధాన్యం తడిసి ముద్ద అవుతున్నాయి వర్షపు నీటిలో వడ్లు కొట్టుకుపోతాయాని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ఓపెన్ కాకపోవడంతో వర్షం పడితే కప్పడానికి టార్పాలిన్స్ లేకపోవడం వలన రైతులు అవస్థలు పడుతున్నారు.కొంతమంది వడ్ల కుప్పలపై కప్పిన పరదాలు గాలికి యెగిరిపోయి మరికొన్ని చినిగిపోయి, ధాన్యం తడిచి చేతి కాడికి వచ్చిన పంట నోటి దాకా రాదేమోనన్న భయం రైతుల కళ్లల్లో కనబడుతుంది. తుఫాను ప్రభావం మరో రెండు మూడు రోజులు ఉంటుందన్న విషయం వార్తలలో వస్తున్న కథనాలతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కొంతమంది వరి కోతలు కోసేందుకు సిద్ధంగా ఉండడంతో తుఫాన్ మూలంగా రైతులు కోతలను కోయలేకపోతున్నారు.కాని కొనుగోలు కేంద్రాలలో తడిసిన వడ్లును వెంటనే కొనుగోలు చేసి ప్రభుత్వం ధాన్యాన్ని కాంట వేయించి వెంటనే తరలించే విధంగా ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# చేతికి వచ్చిన పంట నీటి పాలు



**వేద న్యూస్, శాయంపేట:**

మొంథా తుఫాన్ ప్రభావంతో శాయంపేట మండలంలో ఎడతెరిపి లేని భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఏకదాటి కురుస్తూ ఉండడం బలమైన ఈదురు గాలులు వీస్తుండడంతో అతలాకుతలమైంది. బుధవారం ఉదయం ప్రారంభమైన వర్షం భారీ తుఫానుగా మారి సాయంత్రం వరకు కురుస్తూనే ఉంది. భారీ వర్షాలకు శాయంపేట మండలంలో నేరేడుపల్లి గ్రామంలో చేతికి వచ్చిన పంటలు నేలపాలయ్యాయి. పొలాల్లో భారీ ఎత్తున వరద నీరు ప్రవహించడంతో మాస్కుల నరసయ్య, పల్లె కోటయ్య, పల్లె సుధాకర్, కడప నాగరాజు, బలవంతుల కుమారస్వామి, గొంది విజేందర్ రెడ్డి వీరి పంట పొలాలు నీట మునగాయి. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది వీరు ప్రభుత్వం నుండి ఏమైనా నష్టపరిహారం ఇవ్వాలని వేడుకుంటున్నారు.

# టేక్మాల్ లో పౌర హక్కుల దినోత్సవం

**వేద న్యూస్, టేక్మాల్ :**




మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో గురువారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టేక్మాల్ ఎస్సై రాజేష్, టేక్మాల్ ఆర్ఐ సాయి శ్రీకాంత్ మాట్లాడుతూ సమాజంలో కుల మతాలకతీతంగా అందరూ సోదరభావంతో కలిసి ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు సంపూర్ణంగా నిర్మూలించుటకై సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టేక్మాల్ ఈవో రాకేష్, టేక్మాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్, నాయకులు చింత రవి, గుమ్మడి దేవేందర్, చింత శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు . ఏసురత్నం, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది,

# రైతులు ఆందోళనకు గురి కావద్దు

**వేదన్యూస్, గంగాధర:**




అకాల వర్షాలు కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి సహాయం అందిస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం, గంగాధర, మంగపేట, ఇస్లాంపూర్ గ్రామాల్లో రైతుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసే కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా, రైతుల ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని, ఎమ్మెల్యే మాట్లాడుతూ, "రైతులు ప్రతిపక్షాల మాటలను నమ్మి ఆందోళనకు గురికావద్దు. మేము వారి సమస్యలు సత్వరంగా పరిష్కరిస్తాం," అని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గంగాధర వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాల్లో, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. "రైతులు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యంపై పూర్తి సౌకర్యం కల్పించాలి. నీడ, తాగునీరు, విద్యుత్ సౌకర్యం అందించాలని సూచించాను," అని ఆయన చెప్పారు. ఆయన జతచేసిన సూచనల ప్రకారం, రైతుల వివరాలను నమోదు చేసి, తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ దూలం బాల గౌడ్, తాసిల్దార్ అంబటి రజిత, ఎండివో రామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# చలి వాగు ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురి..!

**వేద న్యూస్, శాయంపేట:**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం జోగం పల్లి గ్రామం లో కాంట్రక్టర్ , అధికారులు నిర్లక్ష్యంనికి గురి అయిన చలివాగు ప్రాజెక్టు లక్షలు పెట్టి కట్టిన తూము వృధా ఖర్చు పని చేయని గేట్ వాల్ వృధాగా నీటి నిల్వాలు కొన్ని వేల ఏకరాలకు సాగు , త్రాగు నీరు అందించే చలివాగు ప్రాజెక్టు గేట్లు పని చేయడం లేదు అని జాతీయ మానవ హక్కుల కమిటీ శాయంపేట మండల అధ్యక్షుడు ఏదుల రాజశేఖర్ ఆరోపించారు.దీని వలన కొన్ని వేల క్యూసెక్కుల నీరు పనికి రాకుండా పోతుంది దీని వలన వేసవి లో నీటి ఏద్దడి ఏర్పాడి పంటలకు నీరు అందకుండా పోతుంది ఎన్నో సార్లు ఈ విషయం గురుంచి అధికారులకు చెప్పిన వినిపించు కోలేదు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయరు అని వారు అన్నారు.ఇంత పెద్ద ప్రాజెక్టు పై నిర్వహణ లేక జప్యం చేసిన సంబధిత అధికారి డీఇ గిరిధర్, హనుమకొండ జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు ఏక్వారీ చేసి వారిని సస్పెండ్ చేయలిసింది గా వారు డిమాండ్ చేస్తున్నారు.



# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రానీయొద్దు

ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. వరద ప్రాంతాల్లో ఎక్కడైనా ఇండ్ల కప్పులు, బంగ్లాల్లో చిక్కుకున్న కుటుంబాలకు డ్రోన్ల ద్వారా అవసరమైన ఆహారం, మంచినీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా అప్రమత్తతతో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని చెప్పారు. ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో పర్యటించనున్నారు. ప్రతికూల వాతావరణం వల్ల గురువారం వరంగల్ పర్యటన వాయిదా వేసుకున్నాన్న సీఎం తుపాను ప్రభావిత జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో ఉండాలని, మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేయాలని, ప్రజలను ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. వరద సహాయక చర్యలకు అన్ని ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని వివరించారు.

వేద న్యూస్

శుక్రవారం అక్టోబర్ 31, 2025

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**వేద న్యూస్, చొప్పదండి :**



మొంథా తుఫాన్ తో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లాలోని అనేక పంటల మీద ప్రభావం చూపింది. ముఖ్యంగా కోతకు వచ్చినటువంటి వరి పంట రైతులు కోస్తామని సిద్ధమవుతున్న సమయంలో వర్షంతో వరి పంట పూర్తిగా నేల మట్టమయింది. పంటను కోసే పరిస్థితులు లేనందున రైతులు పెట్టినటువంటి పెట్టుబడి రానటువంటి పరిస్థితిలో తుఫాన్ ముంచేసింది. అదేవిధంగా పత్తి పంట ఏరే దశలో ఉన్నటువంటి పత్తి పంట వర్షంతో పూర్తిగా దెబ్బతిన్నది. పత్తి చెట్టు నుండి పత్తి తీసే పరిస్థితులు లేదు. పత్తి మొగ్గలు పూర్తిగా భూమి పాలైనవి. మొక్కజొన్న పూర్తిగా నేల మట్టమయింది. అకాల తుఫాన్ తో అనేక పంటలపై రైతులు పండించిన పంటలకు పెట్టినటువంటి పెట్టుబడి రాక అప్పుల లో కూర్కపోయే పరిస్థితి ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రతి ఎకరానికి ముప్పై వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వేద న్యూస్, చొప్పదండి :**



చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో సిసిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రుక్మాపూర్ గ్రామంలో నిన్న కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు. తదనంతరం చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ/షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై 26 మంది లబ్ధిదారులకు ఇరవై ఆరు లక్షల మూడు వేల పదహారు రూపాయిల విలువ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# నేలకొరిగిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

**వేద న్యూస్, చొప్పదండి :**



చొప్పదండి మండలంలో నిన్న కురిసిన అకాల వర్షానికి భారీగా పంటలు నష్టపోగా గురువారం రోజున రుక్మాపూర్ గ్రామంలో నేలకొరిగిన పంటలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడి పల్లి సత్యం పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో మాట్లాడి క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక అందించాలని కోరారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేస్తామని, రైతు పండించిన చివరి గింజ వరకు కొంటామని ఎవరూ అధైర్య పడాల్సిన పని లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వం..!

**– రోడ్ల మరమ్మతులు తక్షణం పూర్తి చేయాలి – సిపిఐ జిల్లా కార్యదర్శి మన్మధరావు**

**వేద న్యూస్, పార్వతీపురం మన్యం జిల్లా:**



పార్వతీపురం మండలం రోడ్ల దుస్థితిపై సిపిఐ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. స్థానిక బైపాస్ రోడ్ లో ఇటీవల కురిసిన వర్షాకాలం కారణంగా రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి,రోజూ వందలాది వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కే.మన్మధరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తో కలిపి నిరసన చేపట్టారు, జిల్లా విస్తింగా రహదారులు అత్యంత ప్రమాదకరంగా మారాయని,గత మూడు నెలలుగా అధికారులు ప్రజల విన్నపాలను పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. రోడ్ల మరమ్మతు పనులు మొదలుపెట్టినా సగం దాకా వదిలేసి కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వం దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు రోజూ ప్రమాదాల భయంతో ప్రయాణాలు చేస్తున్నారని, ఇప్పటికే ద్విచక్ర వాహనదారులు అనేక ప్రమాదాలకు గురయ్యారని సిపిఐ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అన్ని రహదారులను మరమ్మతు చేసి, రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలని, లేదంటే సిపిఐ పార్టీ ప్రజలతో కలిసి ఆందోళనకు దిగుతుందని హెచ్చరించారు. "ప్రజల ప్రాణాలు రాజకీయాల కంటే ముఖ్యం.ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఒక్క ప్రాణం అయినా పోతే, దానికి పూర్తి బాధ్యత పాలకులదే." అని అన్నారు.

ప్రజల సమస్యలపై మౌనం వహించే ప్రభుత్వం ఇకపై ఎట్టిపరిస్థితుల్లోనూ ఊరుకోలేమన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం పోరాటం కొనసాగుతుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఇవి నాయుడు, ఆర్ వి ఎస్ కుమార్, గోపి నాయుడు, సమితి నాయకులు మరి సీతారాం, సింహాద్రి కుమార్, ప్రసాదు, రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవికుమార్ నాయకులు వికాస్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# మనం మారాలి!

భూమివేడెక్కడం, దానివల్ల చోటుచేసుకునే అతివృష్టి లేదంటే అనావృష్టి, వరదలు, అకాల వర్షాలు, ఉష్ణోగ్రత రోజురోజుకు పెరగడం వలన మంచు కరిగి సముద్ర మట్టం పెరిగి సముద్రానికి దగ్గరలో ఉన్న దేశాలు, దేశ ప్రాంతాలు మునిగిపోవడం, కొత్తరోగాలు (ఎమర్జింగ్ డిసీజెస్) భూమిపై పుట్టడం, అడవులను కొట్టివేయడంవల్ల హుమస్ పూర్తిగా నీటితో కలిసి నదులద్వారా సంద్రంలో వృధాగా కలిసి భూమి క్షయానికి గురికావడం, అటవీఆవాసంలో అసమాతుల్యతతో ఆహారపు గొలుసు మార్పువాళ్ళ జీవజాతులు విలుప్తమవడం, కొండచర్యలు విరిగిపాడడం, మంచు, ఇసుకతుపానులు, సుడిగాలిభీభత్సం, భుజల క్షీనత వల్ల త్రాగు, సాగునీటి, పారిశ్రామిక వాడకానికి ఎద్దడి మొదలైనవి ఇంకా ఎన్నో కోల్పోవాల్సి వస్తుంది.

**– అభివృద్ధి కి అడ్డు చెప్పడం లేదు**


అభివృద్ధిని ఎవరం కాదనడంలేదు కాని, మానవ, జీవ ప్రపంచమే నాశనమయ్యే అభివృద్ధి ఎందుకు? ఎవరికోసం? ఉదాహరణకు: 1. ఒకప్పుడు యుద్దాలకొరకు ఆయుధాలు చేసేవారు కాని, ఇప్పుడు ఆయుధాలా అమ్మకంకోసమే యుద్దాలను చేస్తున్నారు, చేయిస్తున్నరు. 2. ఆహరకొరత ను అడ్డుకునే హైబ్రిడ్ ఆవిష్కరణలు, ఆహారంలో ఎన్నోమార్పులతో ఆరోగ్యాన్నే నాశనం చేసుకుంటున్నారు. ఇప్పుడు ఎన్నోరోగాలకు సృష్టికి కారణమౌతున్నారు. 3. కొత్తమార్పులని ఆవిష్కరణలు అని యంత్రిక వ్యవసాయమని వ్యవసాయాన్ని కలుషితం చేశారు. రైతునే అన్నమోరామచంద్ర అనేలా అరిపిస్తున్నారు. మొత్తంగా ఈ దేశంలోని సహజ వాతావరణాన్ని నాశనం అయినా పర్వాలేదని ఇక్కడి సహజ వనరులను అవసరంకన్నా ఎక్కువగా కొల్లగొట్టి వాటిని డబ్బు రూపంలోకి మార్చుకొని వారు, వారి పిల్లల ఆరోగ్యాకరమైన జీవనం, బతుకుదెరువుకోసం యూరోప్ లాంటి క్లీన్ ఎన్విర్నమెంట్ దేశాల్లో కొందరు ఈ దేశంలోని ప్రతికూల వాతావరణాన్ని దూరదృష్టితో అలోచించి మైందే ఆ దేశాల్లో, కొన్ని ద్వీపాల్లో ఇల్లు స్థలాలు కొనుక్కుంటున్నారు కొందరు(సినీ తరాలు, ఇండస్ట్రీయలిస్టులు, క్రీడాకారులు మొ. వారు) అంటే మీరు నమ్మగలరా? అవును ఇది అక్షరాల నిజం. ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. ఇక్కడ పేర్లు ప్రస్థావించాల్సిన అవసరం లేని నిజం. 4. 15 రోజుల నుండే మొంథా తుఫాను వస్తుందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారిచేసిన ఎవరు పట్టించుకున్నారు?, ప్రభుత్వ పాలకులా?, అధికారుల?, ప్రతిపక్షాలా?, లేదా రాజకీయనాయకులా?..... 5. ఎవ్వరికీ పట్టింపులేదు. కాని రైతులుమాత్రం ఎంతో నష్టపోతున్నారు, ఆరుకాలం కష్టపడి పండించిన పంట కళ్ళముందే నీళ్లల్లో తడిసిపోతుంటే ఎవడివల్లో మారిన వాతావరణచక్రము వల్ల ఏర్పడిన ఈ మార్పుకు రైతు ఆర్థికగా, మానసికంగా కృశించి, క్రుంగి కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్నడు. పంట ఉత్పత్తులను కొంటామన్నా ప్రభుత్వాలకు ఎన్నికల్లో (జూబ్లీ హిల్స్) గెలువాలనే ఆరాటమే తప్ప రైతుల పంటల కొనుగోళ్లు చేయించాలానే సోయి ఉన్నదా మనమే ఆలోచించాలి. 6. పంటల్లో పంట మార్పిడులున్నాయా? చిరుధాన్యాల పంటలు పూర్తిగా పోగొట్టుకుంటున్నాం, కమర్షియల్ క్రాప్స్ ఎంతవరకు సురక్షితమో, ఈ మార్పుకు కారణమేవరో తెలుసుకోవాలి. దీనివల్ల ఆహర కొరత, అసమతుల్య ఆహర వినియోగ ప్రమాదాలు, ఆరోగ్య రుగ్మతలు ఎన్నో చవి చూడాల్సివస్తుంది.

కళ్ళముందే జరిగే తతంగాలను చూస్తున్నాం. కారణం, కారకులు, పర్యవసానాలు, ప్రతిఫలాలు, రాబోవు ఆపదలు తెలిసినా చూస్తూ అందరిలో నేను, అందరితో నేను అనే జుగుప్సలో మన మెదల్ల లో ఆలోచనలు పాకురులా ఉన్నంతకాల ఎంత చెప్పినా మార్చలేం. ఇలాంటి ముంపుల్లో, మానవశ్రుష్టి, ప్రకృతి సృష్టించే వైపారీత్యాల్లో కొట్టుకుపో వలసిందే. ఇది కోంతో స్వీయంగా చెప్పేది కాదు. శాస్త్రియంగా నిరూపించబడినదే, కరోనా లాంటి మహమ్మారి తేల్చిన మిగిల్చిన గుణపాఠాల అనుభవంతో చెపుతున్నదే. అయినా మేరనుకుంటున్న మార్పు ప్రతీ వాడి మాటల్లోనేకాదు చేతల్లో రావాలి గాని మనం ఎంతచెప్పిన చెవిటోనిముందు శంకమూదిన విధమే కాని ఏమిచేయలేని పరిస్థితులే కనిపిస్తున్నాయి. అయినా మన ఆత్రంగాని... "నిద్రపోయేవాణ్ణి తట్టి లేపగలం కాని, అన్నీ తెలిసి నిద్రపోతున్నట్టు నటించే మూరు?లను లేపగలమా" అయినా ప్రయత్నాన్ని చేస్తూనే ఉందాం. ఏరోజైనా మారొచ్చేమో. కనీసం రేపటి తరాలైనా సంతోషజంగా జీవిచేలా..!

**– కలిసి నడుద్దాం**

కనీసం వ్యక్తిగతమార్పుకోసం మంచి ప్రకృతి సహేతుకంగా జీవించే వాళ్ళ స్పందనలైన రావాలికదా. కలిసి నడుద్దాం పర్యావరణ రక్షనకోసం. అయినా ప్రకృతి, పర్యావరణం, సహజవరుల, ప్రకృతివ్యవసాయం, ఆరోగ్యాకరమైన ఆహరఉత్పత్తి రక్షణ కోసం, మంచి కోసం మనం నడుం బిగించాల్సిందే. అందరిని మనతో కలిపుకోను పోవాల్సిందే. ఇప్పటికైనా ప్రకృతి, పర్యావరణ స్మతుల్య వ్యతిరేక విధ్వంసాలను మానుకొని, పర్యావరణ హిత జీవితాన్ని జీవిస్తూ మారుతున్న వాతావరణాన్ని మార్చుకొని జీవిస్తూ రేపటి తరాలకు మంచి ఆరోగ్యకర సుస్థిర పర్యావరణాన్ని ఇస్తూ అంతే జీవనాన్ని మనచ్చుట్టువున్న నిర్జీవ, సజీవ ప్రపంచానికి జీవనాన్ని మిగిలించాలి. అప్పుడే ఈ అమూల్యమైన భౌమ్యావరణంలో జీవ మనుగడ కొనసాగుతుంది.

– "ప్రకృతి రక్షతీ రక్షితః"




**రవిబాబు పిట్టల,**
**పర్యావరణవేత్త,**
**మాజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, జేఎన్టీయూహెచ్, హైదరాబాద్**
**మరియు జాయింట్ సెక్రటరీ,**
**ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ, తెలంగాణ,**
**మొబైల్: ०91 9849425271.**

# ముందస్తు ప్రణాళికలు రూపొందించాలి

**– రానున్న రోజుల్లో ఇటువంటి ప్రమాదాలను అడ్డుకునేలా**
**– నయిమ్ నగర్ నాలా ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**వేద న్యూస్, హన్మకొండ :**



మొంథా తుఫాన్ ప్రభావంతో నయీమ్ నగర్ నాలా ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గురువారం ప్రాంతాన్ని సందర్శించారు. నాల పరివాహక ప్రాంతంలో ఉన్న పరిస్థితులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నగరంలో గతంలో భారీ వర్షాల కారణంగా జరిగిన ఘటనలు ఈసారి పునరావృతం కాకుండా కొంత మేర చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రానున్న రోజుల్లో ఇటువంటి ప్రమాదాలను అడ్డుకునేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాల్సిందిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు.

# మొంథా తుఫాన్‌ను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

కుటుంబాలు రోడ్డున పడ్డాయి. రూ.20 వేల కోట్లకు పైగా ఆర్థిక నష్టం జరిగింది. ఇది రాష్ట్ర రైతాంగ చరిత్రలోనే ఒక మహా విపత్తు," అని ఆమె అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ షర్మిల తెలిపారు. "మొంథా తుఫాన్‌ను జాతీయ విపత్తుగా గుర్తించి, నష్టం అంచనా కోసం ప్రత్యేక బృందాలను రాష్ట్రానికి పంపాలి. అంచనా నివేదికలు వచ్చేవరకు రూ.10 వేల కోట్లు తక్షణ సహాయంగా విడుదల చేయాలి," అని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎన్డీఏ ప్రభుత్వంలో భాగమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. "రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో పంటలు నాశనం అయితే, కేవలం 2.88 లక్షల ఎకరాల్లో మాత్రమే నష్టం జరిగినట్లు చెప్పడం రైతులకు మోసం చేయడమే. మోడీ ముందు మోకరిల్లే బదులు, రాష్ట్ర హక్కుల కోసం నోరు విప్పండి," అని షర్మిల డిమాండ్ చేశారు.

# కలిసి పని చేస్తేనే నేరాలు అరికట్టగలం

**వేద న్యూస్, పార్వతిపురం మన్యం జిల్లా:**




కురుపాం మండలంలో ఎల్విన్ పేట సర్కిల్ చిన మెరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్లు కురుపాం పోలీస్ స్టేషన్లో కురుపాం ఎక్సైజ్ పోలీసులతో,ఫారెస్ట్ అధికారు లుతో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో సమిష్టి కృషితోనే నేరాలు అరికట్టగలమని ఒక కార్య చరణ చేసుకున్నారు. పరస్పరం అన్ని శాఖల్లో ఉన్న సమాచారాన్ని క్రోడీకరించుకుని గంజాయి,సారా,కలప అక్రమ రవాణా, మరియు వాడకాలను వివరించడానికి కలిసి పనిచేయడానికి నిర్ణయించుకుని సమావేశాన్ని ముగించారు. ఈ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు హరి, తిరుపతి రావు, ఫారెస్ట్ రేంజర్ గంగరాజు, మరియు ఎస్ఐలు, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073